RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

AKSHARA VEDAM TELUGU DAILY

విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాప్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

చీఫ్ ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ -పొన్నం ప్రసాద్ గౌడ్

9666992524

Published at Karimnagar circulated in : Telangana | సంచిక : 360 | సంపుటి : 02 | గురువారం 20-11-2025 | పేజీలు -8 | వెల: రూ. 05.00

## అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు



- ఆయన భౌతికంగా లేకున్నా మనతోనే ఉన్నారు
- ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయి
- సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో ప్రధాని మోడీ

**పుట్టపర్తి, నవంబరు 19 అక్షర వేదం**

సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. భౌతికంగా బాబా లేకున్నా... ఆయన ప్రేమ మనతోనే ఉంది. సత్యసాయి బోధనల ప్రభావం దేశమంతా కనిపిస్తోంది. కోట్ల మంది ఆయన భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ప్రేమ సూత్రాలు ఎందరినో -మిగతా 2 లో



## హిందూ మహిళలు మేల్కోవాలి

- ఆస్తులుంటే వీలునామా రాయండి
- ఆస్తి విషయమై మహిళ పుట్టింటి వాళ్లకు, అత్తింటి వారికి మధ్య వివాదాలు చెలరేగుతున్నాయి
- సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

2 లో

## పాలనలో ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్

### ఆమె స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం

### కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తాం

- ఇందిరకు ఘనంగా నివాళి అర్పించిన సీఎం
- డిసెంబర్ 9 వరకు ఇంటింటికీ చీరల పంపిణీ
- మార్చి ఫస్ట్ నుంచి 8 వరకు రెండో విడతలో చీరల పంపిణి
- ఇందిరాగాంధీ పాలన దేశానికి దిక్సూచి
- వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లను చేశాం
- జయంతి వేడుకల సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ



**హైదరాబాద్,నవంబరు 19 అక్షర వేదం**

పరిపాలనలో ఇందిరా గాంధీ ఒక రోల్ మోడల్ అని సిఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. బలహీన వర్గాలకు ఇందిరమ్మ పాలన సువర్ణ అధ్యాయమని సీఎం రేవంత్ చెప్పారు. భూ సంస్కరణలతో పేదలకు భూ పంపిణీ చేశారని గుర్తుచేశారు. పాకిస్తాన్‌ను విడగొట్టి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారని, ప్రపంచ దేశాల బెదిరింపులకు ఇందిరమ్మ భయపడలేదని సీఎం రేవంత్ తెలిపారు. మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా.. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి -మిగతా 2 లో




## ఐ బొమ్మ రవికి పోలీస్ కస్టడీ

- ఐదురోజుల కస్టడీకి కోర్టు అనుమతి
- పైరసీ మాఫియాకు సంబంధించిన వివరాలు రాబట్టే పనిలో పోలీసులు
- కస్టడీ విచారణలో మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం

**హైదరాబాద్,**

పైరసీ సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు రవి అరెస్టైన తరవాత పోలీసులు కస్టడీ కోరారు. ఈ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన నిందితుడు రవి కస్టడీకి అనుమతిస్తూ హైదరాబాద్ నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఐదు రోజుల కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రేపటి నుంచి ఐబొమ్మ రవిని కస్టడీలోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించనున్నారు. పైరసీ మాఫియాకు సంబంధించిన వివరాలు రాబట్టే పనిలో పోలీసులు ఉన్నారు.వారం రోజుల పాటు ఇమంది రవిని కస్టడీకి ఇవ్వాలని నాంపల్లి కోర్టులో సైబర్ క్రైమ్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. -మిగతా 2 లో



## భారత్‌లో భారీ దాడులకు జైషే ప్లాన్..

- భారత్ వ్యాప్తంగా భారీ దాడులకు చేసేందుకు కుట్ర
- ఫిదాయిన్ కోసం ఆన్‌లైన్‌లో విరాళాల సేకరణ
- ఒక్కొక్కరి నుంచి 20వేల పాకిస్థాన్ రూపాయలు అంటే భారత కరెన్సీలో రూ.6,400 విరాళంగా సేకరణ
- గుర్తించిన భారత నిఘా వర్గాలు

**న్యూఢిల్లీ-నవంబరు 19 అక్షర వేదం**

ఢిల్లీలో పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ ఘటనపై దర్యాప్తు చేసేకొద్దీ సంచలన విషయాలు వెలుగుచూస్తున్నాయి. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థ భారత్ వ్యాప్తంగా భారీ దాడులకు కుట్ర చేసినట్లు నిఘా వర్గాలు తాజాగా గుర్తించాయి. ఇందుకోసం ఫిదాయిన్ (ఆత్మాహుతి దళం)ను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఈ దాడుల -మిగతా 2 లో



## మారేడిమిల్లిలో మరో భారీ ఎన్‌కౌంటర్


- ఏడుగురు మావోయిస్టు కీలక నేతలు హతం
- టెక్ శంకర్,నంబాల తదితరులు ఉన్నట్లు సమాచారం

**న్యూఢిల్లీ,**

ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు చోటు చేసుకుంది. ఈ ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్ చంద్ర లడ్డా ధృవీకరించారు. ఈ ఏడుగురిలో ముగ్గురు మహిళా మావోయిస్టులు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇవాళ జరిగిన ఎదురుకాల్పుల్లో చనిపోయిన వారంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని సమాచారం.మృతులను మావోయిస్టులు జోగారావు అలియాస్ టెక్ శంకర్, సీత అలియాస్ జ్యోతి, సురేశ్, గణేశ్, వాసు, అనిత, షమ్మిగా పోలీసులు గుర్తించారు. మరోవైపు మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో పోలీసుల కూంబింగ్ కొనసాగుతోంది. మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు. నిన్న పట్టుబడ్డ 50 మంది మావోయిస్టులను విజయవాడలో మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మహేశ్ చంద్ర లడ్డా మీడియాతో మాట్లాడారు. మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్, తెలంగాణ నుంచి ఏపీకి రావడానికి మావోయిస్టులు ప్రయత్నిస్తున్నారు. నిఘా వర్గాల సమాచారం -మిగతా 2 లో

## తెలంగాణలో పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

- నేటినుంచి 23 వరకు ఓటర్ల జాబితా సవరణలు
- ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశాలు జారీ




**హైదరాబాద్, నవంబరు 19 అక్షర వేదం**

తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఇటీవల కేబినేట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. డిసెబర్‌లో ఎన్నికల నిర్వహణ ఉంటుందని ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్రమంలో కసరత్తు మొదలయ్యింది. ఇందులో భాగంగా పంచాయతీల్లో ఓటరు జాబితా -మిగతా 2 లో

## నేడు బీహార్ సీఎంగా మరోమారు నితీశ ప్రమాణం

- పదోసారి ప్రమాణం చేయబోతున్న నితీశ్
- ఎన్‌డిఎ నేతగా ఏకగ్రీవంగా ఎంపిక..గవర్నర్‌కు రాజీనామా
- నేటి ప్రమాణోత్సవానికి మోడీ, అమిత్ షా తదితరుల హాజరు



**పాట్నా,**

బిహార్‌లో నితీశ్ కుమార్ సారథ్యంలో ఎన్డీయే కొత్త ప్రభుత్వం గురువారం కొలువు తీరనుంది. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు ముగియనుండటంతో ముఖ్యమంత్రి పదవికి నితీశ్ కుమార్ బుధవారం సాయంత్రం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను సమర్పించారు. ఎన్డీయే సభ్యుల మద్దతు లేఖను గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వ ఏర్పాటుకు తమను ఆహ్వానించాలని గవర్నర్‌ను కోరారు. ఇందుకు గవర్నర్ సానుకూలంగా స్పందించారు. నితీశ్ రాజీనామాను వెంటనే ఆమోదించారు. నితీశ్ వెంట గవర్నర్‌ను కలిసి వారిలో ఎల్‌జేపీఆర్‌వీ చీఫ్ చిరాగ్ పాశ్వాన్, ఆర్ఎల్ఎం చీఫ్ ఉపేంద్ర కుష్వాహ తదితరులు ఉన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు దిశగా బుధవారం ఉదయం నుంచి పాట్నాలో వేగంగా పరిణామాలు చోటుచేసుకున్నాయి. జేడీయూ ఎమ్మెల్యేలు సమావేశమై పార్టీ -మిగతా 2 లో

## పార్టీలో ఉంటునే సొంతవారిపై పోస్టులు

- ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదు
- కార్యకర్తలకు బీజేపీ చీఫ్ రామ్ హెచ్చరిక



**హైదరాబాద్- నవంబరు 19 అక్షర వేదం**

పార్టీ కార్యకర్తలకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు వార్నింగ్ ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు ఎవరైనా సరే ఇష్టమొచ్చినట్లు కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తాం అని హెచ్చరించారు. టైమ్ కూడా ఇవ్వం అని, అవసరం అయితే జైలుకు పంపిస్తాం అని కార్యకర్తలతో అన్నారు. కొందరు తాము బీజేపీ అంటూనే.. బీజేపీ నేతల మీదనే పోస్టింగ్‌లు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిత్వంను అస్సలు చంపుకోవద్దని సోషల్ మీడియా, యూట్యూబ్ వారికి రామచందర్ రావు విజ్ఞప్తి చేశారు. బీజేపీ సోషల్ మీడియా, లీగల్ సెల్ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడారు. -మిగతా 2 లో

## జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లతో గెలుపు

- ఎలా గెలిచారో రేవంత్‌కు తెలియదా
- బీఆర్‌ఎస్‌కు భయపడి అజారుద్దీన్‌కు మంత్రి పదవి
- జూబ్లీహిల్స్ నాయకులతో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,- నవంబరు 19 అక్షర వేదం**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎలా గెలిచిందో రేవంత్‌రెడ్డి అంతరాత్మకు తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. కర్నాటక నుంచి మనుషులను తీసుకువచ్చి దొంగ ఓట్లు వేయించారన్నారు. షేక్‌పేట, ఎర్రగడ్డలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారన్నారు. రాయించి, వేయించుకున్న ఓట్లతో జూబ్లీహిల్స్‌లో గెలిచారన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, ఇన్‌చార్జీలతో సమావేశం నిర్వహించారు. -మిగతా 2 లో

## ఉమర్‌ది ముమ్మాటికీ ఉగ్రవాదమే

- ఇస్లాంలో బలిదానాన్ని తావులేదు
- ఎక్స్ వేదికగా తీవ్రంగా ఖండించిన ఓవైసీ



**హైదరాబాద్, నవంబరు 19 అక్షర వేదం**

ఎర్రకోటవద్ద ఆత్మాహుతి దాడికి పాల్పడిన డాక్టర్ ఉమర్ నబీకి చెందిన వీడియో ఒకటి వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. అందులో అతడు ఆత్మాహుతి దాడిని సమర్థిస్తూ మాట్లాడాడు. వాస్తవానికి అదొక బలిదాన ఆపరేషన్‌గా అతడు అభివర్ణించారు. అయితే, ఆత్మాహుతి దాడి గురించి ఉమర్ చేసిన వ్యాఖ్యలను ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. ఇస్లాంలో ఆత్మహత్య, -మిగతా 2 లో

## అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు

(మొదటి తరువాయి)

ఆలోచింపజేశాయన్నారు. బాబా బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు'.. ఇదే ఆయన నినాదం. చాలా మంది జీవితాలను సత్యసాయి సమూలంగా మార్చేశారు. లక్షల మందిని సేవామార్గంలో నడిపించారు. ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారు. పుట్టపర్తి పవిత్ర భూమిలో ఏదో మహత్తు ఉంది. సత్యసాయి సంస్థలన్నీ ఇలాగే ప్రేమను పంచుతూ వర్ధిల్లాలని మోదీ అన్నారు. అంతకు ముందు సత్యసాయి జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్,నటి ఐశ్వర్యారాయ్ తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టమని పేర్కొన్నారు. సత్యసాయి బాబా బోధనలు ఎంతోమందికి మార్గం చూపాయని కొనియాడారు.ప్రేమ, శాంతితో కూడిన వసుదైక కుటుంబ భావన సత్యసాయిదని తెలిపారు. విశ్వశాంతి, విశ్వసేవను బాబా మనకు చాటి చెప్పారని అన్నారు. మానవ జీవితంలో సేవ చాలా ముఖ్యమని సత్యసాయి చెప్పారని గుర్తుచేశారు. అందరినీ ప్రేమించాలి.. అందరికీ సేవ చేయాలి.. ఇదే బాబా నినాదమని వివరించారు. గుజరాత్ భూకంపం వచ్చినప్పుడు బాబా సేవాదళ్ సేవలందించిందని గుర్తుచేశారు. పేదలకు ఎప్పుడు ఆపద వచ్చినా.. బాబా సేవాదళ్ ఆదుకుంటుందని ప్రశంసించారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలందించారనిపేర్కొన్నారు.

## భారత్‌లో భారీ దాడులకు జైషే ప్లాన్..

(మొదటి తరువాయి)

కోసం జైషే సంస్థ నిధులను కూడా సమకూరుస్తున్నట్లు నిఘా వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా నివేదిస్తోంది.ముజాహిద్‌లకు వింటర్ కిట్‌లను అందించేందుకు ఈ విరాళాలు సేకరిస్తున్నట్లు సమాచారం. ఒక్కొక్కరి నుంచి 20వేల పాకిస్థాన్ రూపాయలు అంటే భారత కరెన్సీలో రూ.6,400 విరాళంగా సేకరిస్తున్నట్లు తెలిసింది. ముజాహిద్‌ల కోసం బూట్లు, ఉలెన్ సాక్స్, మెట్రెస్, టెంట్ వంటి వస్తువులను కొనుగోలు చేసేందుకు ఈ డొనేషన్లను సేకరిస్తున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ విరాళాలను పాకిస్థాన్‌కు చెందిన సదాపే వంటి డిజిటల్ పేమెంట్ యాప్‌ల నుంచి స్వీకరిస్తున్నట్లు సమాచారం. మేడమ్ సర్జన్ గా వ్యవహరిస్తున్న ఎర్రకోట పేలుడులో కీలక అనుమానితుల్లో ఒకరైన డాక్టర్ షాహీనా సాయిద్ ఈ విరాళాల బాధ్యత తీసుకున్నట్లు తేలింది. దీంతో ఈ డిజిటల్ ఫండింగ్ నెట్‌వర్క్‌పై దర్యాప్తు అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు.మరోవైపు పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థ తన కార్యకలాపాలను విస్తరించేందుకు కొత్త కుట్రకు తెరలేపిన విషయం తెలిసిందే. కేవలం మహిళలతో ఓ ఉగ్రవాద గ్రూప్‌ను తయారుచేస్తున్నది. మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ నేతృత్వంలో 'జమాతుల్–ముమినాత్' పేరుతో ఓ ప్రత్యేక యూనిట్‌ను తయారుచేస్తున్నది. మహిళలకు ఆన్‌లైన్ జిహాదీ కోర్సులను కూడా ప్రారంభించింది. ఇందులో భాగంగానే భారత్‌లోని మహిళలను ఆకర్షించేందుకు కుట్రలు పన్నుతోందని నిఘా వర్గాలు గుర్తించాయి. భారత్‌లో జైషే మహిళా విభాగం బాధ్యతలను ఎర్రకోట పేలుడులో కీలక అనుమానితుల్లో ఒకరైన డాక్టర్ షాహీనా సాయిద్‌కు అప్పగించినట్లు తేలింది. 'మేడమ్ సర్జన్' పేరుతో ఆమె ఉగ్ర కార్యకలాపాలను సాగిస్తున్నట్లు దర్యాప్తు అధికారులు ఇప్పటికే గుర్తించారు.

## ఐ బొమ్మ రవికి పోలీస్ కస్టడీ

(మొదటి తరువాయి)

ఇరు పక్షాల వాదనలు విన్న జడ్జి.. రవిని ఐదు రోజుల పాటు పోలీసు కస్టడీకి అనుమతించారు. కస్టడీ విచారణలో మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసుపై ఈడీ దృష్టి సారించింది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పైరసీ మూవీ రాకెట్ ఐబొమ్మ కీలక సూత్రధారి రవిని సైబర్ క్రైమ్ పోలీసులు గత శనివారం కూకట్‌పల్లిలో అరెస్టు చేశారు. ఓటీటీ వేదికల్లోని కంటెంట్ సహా కొత్తగా రిలీజ్ అయిన సినిమాలు పైరసీ చేస్తూ సినీ పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగించాడు. గత ఏడేళ్లుగా ఐ బొమ్మ, బప్పం, ఐవిన్, ఐరాధ టీవీ పేర్లతో వెబ్‌సైట్‌లు నిర్వహించాడు.

## మారేడిమిల్లిలో మరో భారీ ఎన్‌కౌంటర్

(మొదటి తరువాయి)

మేరకు పోలీసులు కూంబింగ్ చేపట్టి.. మావోయిస్టుల కదలికలను గమనించారు. నవంబర్ 17న ఒక ఆపరేషన్ ప్రారంభించాం. 18న ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో సెంట్రల్ కమిటీ మెంబర్ హిడ్మాతో పాటు మరో ఐదుగురు మావోయిస్టులు హతమయ్యారు. ఇక ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో 50 మంది మావోయిస్టులను అరెస్టు చేశామన్నారు. వీరిలో స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్లు ముగ్గురు, ప్లాటూన్ మెంబర్లు 23 మంది, డివిజినల్ కమిటీ మెంబర్లు ఐదుగురు, ఏరియా కమిటీ మెంబర్స్ 19 మంది ఉన్నట్లు తెలిపారు. పట్టుబడ్డ మావోయిస్టుల నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

## తెలంగాణలో పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

(మొదటి తరువాయి)

(మొదటి తరువాయి)

మరోసారి సవరణకు ఎస్ఈసీ షెడ్యూలు ప్రకటించింది. రాష్ట్రంలో డిసెంబరు రెండో వారంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూలు వెలువడే అవకాశం ఉంది. అదే నెలాఖరులోపు పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తిచేసే వీలుంది. డిసెంబరు 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాల తర్వాత పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు మంత్రిమండలి నిర్ణయం నేపథ్యంలో ఈ ప్రక్రియపై రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ, రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టి సారించాయి. గురువారం 20వ తేదీ నుంచి ఈనెల 23 వరకు గ్రామాల్లో ఓటర్ల జాబితాలను సవరించాలని నిర్ణయించింది. 20న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణ, తప్పుల సవరణ, 21న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల పరిష్కారం, 23న తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రచురణ ఉంటుందని ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈమేరకు జిల్లా పంచాయతీ అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశాలు జారీ చేశారు.సోమవారం మంత్రిమండలి భేటీలో 'స్థానిక' ఎన్నికలపై విస్తృతంగా చర్చ జరిగింది. రిజర్వేషన్ల అమలు, రాష్ట్ర హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలు, న్యాయనిపుణుల సలహాలపై పంచాయతీరాజ్‌శాఖ నివేదిక ఇవ్వగా దానిపై మంత్రులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈనెల 24న హైకోర్టులో విచారణ గురించి చెప్పారు.

# హిందూ మహిళలు మేల్కోవాలి

**ఆస్తులుంటే వీలునామా రాయండి**
**ఆస్తి విషయమై మహిళ పుట్టింటి వాళ్లకు, అత్తింటి వారికి మధ్య వివాదాలు చెలరేగుతున్నాయి**
**సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ,**
దేశంలో హిందూ మహిళల ఆస్తులపై గత కొన్నేళ్లుగా వివాదాలు చోటుచేసుకుంటున్న వేళ సుప్రీంకోర్టు కీలక సూచన చేసింది. హిందూ మహిళ ఆస్తి కోసం పుట్టింటివారు, అత్తింటి వారు కోర్టు మెట్లు ఎక్కుతున్న ఘటనలు అనేకం జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. మహిళలు తమ మరణానంతరం ఆస్తిపై వివాదం లేకుండా ఉండాలంటే.. వారు బతికి ఉండగానే ఆస్తి ఎవరికి చెందాలనే విషయంలో స్పష్టంగా వీలునామా రాయాలని సూచించింది. మహిళకు పిల్లలు లేకపోతే ప్రస్తుత హిందూ వారసత్వ చట్టం ప్రకారం ఆమె ఆస్తి మొదటగా భర్త కుటుంబానికి వెళ్లే అవకాశం ఉంటుందని కోర్టు గుర్తుచేసింది. కానీ చాలా సందర్భాల్లో ఆస్తి విషయమై మహిళ పుట్టింటి వాళ్లకు, అత్తింటి వారికి మధ్య వివాదాలు చెలరేగుతున్నాయని పేర్కొంది. వివాహానంతరం మహిళ గోత్రం మారుతుందన్న సంప్రదాయ అంశాన్ని కూడా కోర్టు ప్రస్తావిస్తూ.. వివాహం తర్వాత మహిళపై ప్రధాన బాధ్యత భర్త కుటుంబానిదే అవుతుందని పేర్కొంది. కానీ పిల్లలు లేని మహిళల ఆస్తుల విషయంలో, విడాకులు తీసుకోకుండా భర్తకు దూరంగా ఉంటున్న మహిళల ఆస్తుల విషయంలో వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ కారణంగా వారసత్వ హక్కుల్లో తలెత్తే సమస్యలు పరిష్కరించేందుకు ప్రీ?లిటిగేషన్ మిడియేషన్ (మధ్యవర్తిత్వం) తప్పనిసరి చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మధ్యవర్తిత్వంలో వచ్చే ఒప్పందాలను కోర్టు తీర్పు (డిక్రీ) గా పరిగణించాలని తెలిపింది. కొంతమంది న్యాయవాదులు ప్రస్తుత వారసత్వ చట్టంలోని సెక్షన్ 15(1)(బి) వివక్షాత్మకమని అభిప్రాయపడుతున్నారని, దాన్ని మార్చాలంటే చట్టసవరణ చేయాలని, అది పార్లమెంట్ చేయాల్సిన పని మాత్రమేనని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది.

# పాలనలో ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్

(మొదటి తరువాయి)

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామని, మహిళలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిథ్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లను చేశామని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ పాలన దేశానికి దిక్సూచి అని సీఎం రేవంత్ కొనియాడారు. వైఎస్ఆర్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసిందని సీఎం విమర్శించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. 65 లక్షల చీరలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేస్తామని, డిసెంబర్ 9 వరకూ ఇంటింటికీ చీరల పంపిణీ కొనసాగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మార్చి ఫస్ట్ నుంచి 8 వరకూ రెండో విడతలో చీరల పంపిణీ ఉంటుందని, రెండో విడతలో 35 లక్షల చీరలను పట్టణాల్లో పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. పలువురు మహిళలకు చీరలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,



దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం డిసెంబరు 9 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేయనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఇందుకు నియోజకవర్గానికో ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి.. వారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తామని వివరించారు.ఇందిరమ్మ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకునేలా ప్రోత్సహించాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశాం. మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు చేపట్టాం. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోంది. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరపున సారె పెట్టి గౌరవించాలని భావించాం. అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి. మీరే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలని సీఎం అన్నారు.

## పార్టీలో ఉంటునే సొంతవారిపై పోస్టులు

(మొదటి తరువాయి)

'పార్టీ కార్యకర్తలు ఎవరైనా ఇష్టమొచ్చినట్లు కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తాం, టైమ్ కూడా ఇవ్వం. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఫేక్ అకౌంట్స్ ద్వారా బీజేపీపై పోస్టులు పెడుతున్నాయి. పార్టీ నేతలు ఒక మంత్రి దగ్గరకు వెళితే.. పిర్యాదు చేసేందుకు వెళ్లారని రాశారు. ఆ పేపర్ మీద రూ.5 కోట్ల పరువు నష్టం దావా వేశాం. మేము బీజేపీ అంటూనే.. బీజేపీ నేతల మీదనే పోస్టింగ్‌లు పెడుతున్నారు. కేసులు పెట్టి జైలుకు పంపిస్తాం. ఇప్పటికే కేసులు పెట్టాం. పార్టీ మీద ఎవరు పోస్టులు చేసినా కౌంటర్ ఇవ్వండి. బీజేపీ చిల్లర రాజకీయాలకు భయపడదు. దమ్ముంటే ముందుకు వచ్చి మాట్లాడండి' అని రామచందర్ రావు అన్నారు. 'డబ్బులిస్తే ఏది పడితే అది రాస్తున్నారు, మాట్లాడుతున్నారు. ఎవరిని ఉపేక్షించేది లేదు. యూట్యూబ్‌లో మాట్లాడుతున్నారు. ఒకరు దుబాయ్, మరొకరు అమెరికాలో ఉండి తిడుతున్నారు. మీరు ఇండియాకు రండి మీ సంగతి చెబుతాం. పార్టీ కార్యకర్తలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ నేతలు ఎవరిని ప్రోత్సహించినా, వాటిని ఫార్వర్డ్ చేసినా సిరియస్ యాక్షన్ ఉంటుంది. నా మీద కూడా ఫేక్ వార్తలు వస్తాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు వార్నింగ్ ఇస్తున్నా, మా మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేయకండి. సోషల్ మీడియా, యూట్యూబ్ వారికి విజ్ఞప్తి చేస్తున్నాం.. మీ వ్యక్తిత్వంను చంపుకోవద్దని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు కోరారు.

## జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లతో గెలుపు

(మొదటి తరువాయి)

ఈ సమావేశానికి మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు, మాగంటి సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కార్యకర్తల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలకు సంబంధించి చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు బీఆర్ఎస్ అండగా నిలిచిందన్నారు. సునీతాగోపీనాథ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యుల్లా పని చేశారన్నారు. వచ్చే కార్పొరేటర్ ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం కాలికి బలపం కట్టుకొని తిరుగుతామన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డాయని ఆరోపించారు.విషాదంలో ఉన్న హరీశ్‌రావు అంకితభావంతో పని చేశారని, స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో గెలుపు కోసం అందరి కృషి చేద్దామన్నారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉన్నా పూర్తి అండగా ఉంటామన్నారు. ఎవరికి సమస్య వచ్చినా తెలంగాణ భవన్‌కు రావొచ్చునన్నారు. డిసెంబర్‌లోగా సర్పంచ్, జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తయ్యే అవకాశం ఉందని, స్థానిక ఎన్నికలు పూర్తి కాగానే బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేపడుతామన్నారు. బూత్‌లవారీగా పటిష్టంగా పార్టీ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. జూబ్లీహిల్స్‌లో 407 బూతుల్లో ఒక్కో బూత్‌కు 10 మంది చొప్పున పార్టీని పటిష్టం చేసుకోవాలన్నారు. ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలని.. ప్రజా సమస్యలపై పోరాటం ఇప్పటి నుంచే మొదలుపెట్టాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## నేడు బీహార్ సీఎంగా మరోమారు నితీశ్ ప్రమాణం

(మొదటి తరువాయి)

శాసనసభా పక్ష నేతగా నితీశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేపీ లెసిస్లేచర్ పార్టీ నేతలు సైతం సమావేశమై పార్టీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా తిరిగి కొనసాగించాలని నిర్ణయించారు. అనంతరం ఎన్డీయే సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దిలీప్ జైశ్వాల్, సామ్రాట్ చౌదరి, చిరాగ్ పాశ్వాన్, కేశవ్ ప్రసాద్ మౌర్య, విజయ్ కుమార్ సిన్హా, రాజు తివారి సహా ఎన్డీయేకు చెందిన 202 మంది ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఎన్డీయే లెజిస్లేచర్ పార్టీ నేతగా నితీశ్ కుమార్ పేరును సామ్రాట్ చౌదరి ప్రతిపాదించగా, ఎమ్మెల్యేలంతా బలపరిచారు. దీంతో నితీశ్ 10వ సారి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. ఈ సమావేశానంతరం నితీశ్ సారథ్యంలోని పలువురు నేతలు గవర్నర్‌ను కలుసుకున్నారు. మరోవైపు, నితీశ్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. పాట్నాలోని గాంధీ మైదానంలో 20వ తేదీ మధ్యాహ్నం 11.30 గంటలకు ప్రమాణస్వీకారం ఉంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు ఈ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరవుతున్నారు. దీంతో బిహార్‌లో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. తదుపరి ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ ఖరారయ్యారు. ఈ మేరకు ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు.. తమ కూటమి నేతగా నీతీశ్‌ను ఎన్నుకున్నారు. జేడీయూ సుప్రీం నితీశ్ కుమార్ ఎన్డీయే (జెఅం) నేతగా బుధవారంనాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన బిహార్ ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారానికి మార్గం సుగమమైంది.కొత్త మంత్రివర్గంలో బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా తిరిగి ఉప ముఖ్యమంత్రులుగా కొనసాగనున్నారు. ఈ మేరకు బీజేపీ ఎల్పీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే 243 స్థానాల్లో 202 స్థానాలు గెలుచుకుని అఖండ విజయం సొంతం చేసుకుంది. ఎన్డీయే ప్రధాన భాగస్వామ్య పార్టీ అయిన బీజేపీ 89 సీట్లు గెలుచుకుని బిహార్‌లో ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. ఆ తర్వాత స్థానంలో 85 సీట్లతో ఆర్జేడీ నిలిచింది. ఎన్డీయే కూటమిలోని ఎల్‌జేపీఆర్‌వీ 19 సీట్లు, హెచ్ఏఎం 5, ఆర్ఎల్ఎం 4 సీట్లు గెలుచుకున్నాయి.

## ఉమర్‌ది ముమ్మాటికీ ఉగ్రవాదమే

(మొదటి తరువాయి)

చంపడం ఘోరమైన పాపమని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'ఢిల్లీ పేలుళ్ల నిందితుడు ఉమర్ నబీ ఆత్మాహుతి బాంబు దాడిని సమర్థిస్తున్న వీడియో ఒకటి ప్రచారంలో ఉంది. సూసైడ్ బాంబింగ్ గురించి అందరూ తప్పుగా అర్థం చేసుకుంటారని.. వాస్తవానికి అదొక బలిదాన ఆపరేషన్‌గా అతడు అభివర్ణించారు. అయితే, ఇస్లాంలో ఆత్మహత్య, అమాయకులను చంపడం ఘోరమైన పాపం. ఇలాంటి చర్యలు దేశ చట్టాలకు కూడా పూర్తి విరుద్ధం. దీన్ని తప్పుగా అర్థం చేసుకోవడానికి ఏమీ లేదు. ఇది ముమ్మాటికే ఉగ్రవాదమే' అని ఒవైసీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. మరోవైపు దేశ రాజధాని సమీపంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకోవడం, ఢిల్లీ పేలుడుతో ముడిపడి ఉన్న ఉగ్రవాద మాడ్యూల్‌పై ఒవైసీ కేంద్రాన్ని ప్రశ్నించారు. 'గత ఆరు నెలల్లో స్థానిక కశ్మీరీలు ఎవరూ ఉగ్రవాద సంస్థల్లో చేరలేదని ఆపరేషన్ సిందూర్, మహదేవ్ సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటుకు తెలిపారు. మరి ఈ గ్రూపు ఎక్కడి నుంచి వచ్చింది..?' అంటూ ఆయన నిలదీశారు. ప్రస్తుతం ఒవైసీ ట్వీట్ వైరల్ అవుతోంది.

# కగార్ ఎన్ కౌంటర్ లపై న్యాయ విచారణ జరపాలి



**సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించాలి**
**మావోయిస్టులు కూడా పంథా మార్చుకోవాలి**
**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

**హనుమకొండ :**
కగార్ ఆపరేషన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం జరుపుతున్న మావోయిస్టుల ఎన్ కౌంటర్ లన్నింటిపైనా న్యాయ విచారణ జరిపించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండ బాల సముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్ తో కలిసి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడారు. కగార్ ఎన్ కౌంటర్ లపై అనేక అనుమానాలు ఉన్నాయని, మావోయిస్టుల ఎన్ కౌంటర్ లను స్వయంగా సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. మావోయిస్టులను కోర్టుకు సరెండర్ చేయకుండా టెర్రరిస్టుల మాదిరిగా కేంద్ర ప్రభుత్వం బావించడం సరికాదని అన్నారు. అలాగే మావోయిస్టులు కూడా పునరాలోచన చేయాలని, తమ పంథాను మార్చుకోవాలని కోరారు. తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం సాధ్యం కాదని ఇప్పటికే కొందరు బయటికి వచ్చారని, మిగిలిన వారు కూడా తమ పంథాను మార్చుకొని కమ్యూనిస్టులతో కలిసి రావాలని కోరారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం నరహంతక పాలన సాగిస్తున్నదని, కేవలం కార్పొరేట్, పెట్టుబడిదారీ శక్తుల కోసమే పని చేస్తున్నదని అన్నారు. ఇటీవల ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసీకి చెందిన రూ. 33వేల కోట్లను ఆదానీ గ్రూపులో పెట్టుబడి పెట్టడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ప్రజలు సంక్షేమాన్ని విస్మరించి పాలన చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా పోరాడేందుకు వామపక్ష ప్రజాతంత్ర శక్తులు బల పడాలని అన్నారు. అందుకోసం కమ్యూనిస్టులతో మావోయిస్టులు కూడా కలిసి రావాలని కోరారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు అఖిలపక్ష పార్టీలను ముఖ్యమంత్రి డిల్లీకి తీసుకెళ్లాలని సూచించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇందుకు బాధ్యత వహించాలని, కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ మాట్లాడుతూ వచ్చే డిసెంబర్ 26 నాటికి సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ బస్సు జాతాలను నిర్వహిస్తున్నదని చెప్పారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే వందేళ్ల సభకు వేలాదిగా తరలి రావాలని ప్రజలను కోరారు. గడిచిన వందేళ్ల కాలంలో సీపీఐ అనేక పోరాటాలు నిర్వహించిందని, దున్నువాడికి భూమి కావాలని, కార్మిక, రైతాంగ, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిందని చెప్పారు. మారిన కాలంలో బూర్జువా పార్టీలు నోట్లతో ఓట్లు కొనుగోలు చేస్తూ గద్దె నెక్కుతున్నాయని, ఓట్లు, సీట్లతో సంబంధం లేకుండా సీపీఐ చట్ట సభలలో, బయటా తన గొంతు వినిపిస్తూ పేదల పక్షాన నిలిచిందని అన్నారు. రానున్న రోజులలో ఎర్ర జెండా పార్టీలన్నీ ఏకమై ఈ బూర్జువా పార్టీలకు వ్యతిరేకంగా నిలబడాలని, అందుకు ప్రజలంతా కమ్యూనిస్టులతో కలిసి నడువాలని కోరారు. ఈ విలేఖరుల సమావేశంలో సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యదర్శి సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మారుపాక అనిల్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఎన్ ఎ స్టాలిన్, ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, జక్కు రాజు గౌడ్, ఎదునూరి వెంకట్రాజం, కొట్టెపాక రవి, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, మాలోతు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జయహో! రామానుజ! జయ జయహో! చాత్తాద!!



చాత్తాద శ్రీవైష్ణవ సంఘం మొదటి సమావేశం (12-2-1956)

శ్రీ వైష్ణవ సాంప్రదాయాగ్రగణ్యులుగా
హరి భక్తాగ్రేసరులుగా
సమాశ్రయణాలతో పంచ సంస్కారశీలురుగా
వైష్ణవతత్వాన్ని ప్రభోదించిన
భగవద్ రామానుజుని అనుయాయులుగా
శ్రీవైష్ణవాన్ని ఆత్మధర్మంగా ఆచరించి చూపే
నారాయణ మంత్రోపాసకులుగా
హరికీర్తనామృతాన్ని పంచిన
సమాజహితమే తమ అభిమతంగా
అర్చకులుగా,వైద్యులుగా, ఆచార్యులుగా
నైపుణ్యం కలిగిన పలు వృత్తి ప్రవృత్తులలో రాణిస్తూ
వృత్తిధర్మంలోనూ నిబద్ధతను పాటిస్తూ
సేవా తత్పరతలో నిజాయితీని సాకారం చేస్తూ
విజయనగరాధీశునికే గురువుగా
ధర్మపురిలో కాకుత్సం శేషప్ప కవిగా
బాల వ్యాకరణంలో సైతం
మన పరవస్తు వంశోద్ధారకునిదే పైచేయిగా
పేరు ప్రఖ్యాతులెన్నో గడించిన
సత్సంప్రదాయవాదులుగా రాణించిన
సమాజ హితవరులు! చాత్తాద శ్రీవైష్ణవ రత్నాలు!!
తమ ఉనికిని తమ ప్రశస్తిని
గత చారిత్రక నేపథ్యాన్ని పదిల పరుస్తూనే
వ్యష్టి నుండి సమిష్టి దిశగా
ఒక్కో అడుగు ముందుకేస్తూ
కుల సంఘటిత శక్తిని యుక్తిగా మలచిన
ఎందరో మహానుభావుల
మార్గ నిర్దేశనంలో
శాశ్వతత్వానికై అంకురార్పణ
గావించిన
ఆ శుభ తరుణ సాదృశ్యమే
మన కళ్ళ ముందు సాక్షాత్కరింపజేసిన
ఓ విస్తృత సంఘటిత ప్రదర్శనారూపం,!
వజ్రోత్సవ సంబరాల వేళలో ఈ సంరంబం!
మధురా జ్ఞాపకాలను నిక్షిప్తం చేసిన
ఓ అపూర్వ చారిత్రక చిత్ర వైశిష్ట్యం!!

పరాంకుశం రఘు నారాయణ
గ్రామం:తొర్రూరు
మహబూబాబాద్ జిల్లా
చరవాణి: 9949749987

# అంజనాద్రి గుట్టపై సామూహిక సత్యనారాయణ వ్రతాలు..

-రామగుండంను ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతా
-నది తీరాన గోదారిమాత ఆలయాల నిర్మాణం...
-5కోట్లతో సమ్మక్క జాతర ప్రాంగణాల అభివృద్ధి: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్









**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్19**
శ్రీరామచంద్ర ప్రభు నడయాడిన రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ అన్నారు.
పెద్దపల్లి జిల్లా రామగుండంలో 108 అడుగుల పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ఏర్పాటుకు సంబంధించి ముందస్తుగా అంజనాద్రి గుట్టపై సత్యనారాయణ వ్రత మహోత్సవం ఘనంగా నిర్వహించారు. తనను నమ్మిన ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి చేయడం నా కర్తవ్యం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పరిశ్రమలకు పుట్టినిల్లుగా పిలువబడుతున్న రామగుండం గోదావరి తీర ప్రాంతం ఆధ్యాత్మికత విరజిల్లేందుకు తాను శక్తికి మించి కృషి చేస్తానని తెలిపారు. ఇదే గుట్టపై ఎత్తైన మహాశివుని విగ్రహంతో పాటు దుర్గామాత అమ్మవారు, మానస దేవి, కామాక్షి అమ్మవారి ఎత్తైన విగ్రహాల ప్రతిష్టాపన చేస్తామన్నారు. రాముని గుండాల గుట్ట పరిసర ప్రాంతాన్ని ఆధ్యాత్మిక కేంద్రంతోపాటు ఊహించని రీతిలో ప్రత్యేక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మక్కన్ సింగ్ పేర్కొన్నారు. అంతర్గాం మండలం మూర్ మూర్, ఎల్లంపల్లి , గోలివాడ నది తీరా ప్రాంతాల్లో గోదారి మాత ఆలయ నిర్మాణాలు చేపడతామన్నారు. గోదావరిఖని పట్టణంలోని సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగాన్ని 5 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని, గోలివాడ తక్కలపల్లి సమ్మక్క జాతర్ల ప్రాంతాలను కూడా కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. రామగుండం నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కాంక్షిస్తూ ఈ ప్రాంతాన్ని పవిత్ర పుణ్యక్షేత్రాల నిలయంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. అలాగే అతి త్వరలో రామగుండం ను ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దానున్నామని తెలిపారు. సనాతన ధర్మంతో పాటు ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీల మతాలను గౌరవిస్తూ వారి ఆలయాలను, మసీదులను కూడా అభివృద్ధి చేయడం తన బాధ్యతని మక్కన్ సింగ్ తెలిపారు.

**గోదావరి నది తీరాన వేద పాఠశాల...**
పవిత్ర గోదావరి నది తీరాన వేద పాఠశాల ను అతి త్వరలోనే ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే మక్కన్ సింగ్ తెలిపారు. ఈ ప్రాంతంలోని వేద పండితుల అభిలాష మేరకు వేద పాఠశాల నిర్మాణం చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. గోదావరి నది తీరాన ఒక ఎకరం స్థలంలో వేద పాఠశాల ఏర్పాటు చేస్తామని, అక్కడ పాఠశాల నిర్వహణకు సంబంధించి హాలు నిర్మాణం తన సొంత ఖర్చుతో చేపిస్తానని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# డ్రైవర్ పై దాడిని ఖండించిన మంత్రి పొన్నం...





**అక్షర వేదం/ హైదరాబాద్**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామం వద్ద ఆర్టీసీ డ్రైవర్ పై జరిగిన దాడిని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. విధుల్లో ఉన్న ఆర్టీసీ ఉద్యోగి పై ఉద్దేశ్య పూర్వకంగా దాడి చేయడం హేయమైన చర్య అని. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ తో మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్ లో మాట్లాడారు. ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా రవాణా వ్యవస్థలో ప్రయాణికుల కోసం నిరంతరం శ్రమిస్తున్న ఆర్టీసీ సోదరులపై దాడి ఉపేక్షించేది లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకుంటామని ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ మనోధైర్యాన్ని ప్రకటించారు.

# అండర్ పాస్ బ్రిడ్జికి లైటింగ్ ఏర్పాటు : అనుమాస



**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్19**
రామగుండం రైల్వే స్టేషన్ కు వెళ్లే దారిలో ని అండర్ బ్రిడ్జి యందు గత కొన్ని సంవత్సరముల నుండి లైటింగ్ లేకుండా రాకపోకలకు ప్రజలు చాలా ప్రాబ్లమ్స్ ఎదుర్కొంటున్నారని అనుమాస శ్రీనివాస్ (జీన్స్) డివిజనల్ రైల్వే మెంబర్ మున్సిపాలిటీ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. సమస్య పైన స్పందించిన కమిషనర్ వెంటనే రైల్వే అధికారులతో మాట్లాడి వారి బుధవారం అండర్ బ్రిడ్జి యందు లైటింగ్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులకు, రైల్వే అధికారులకు అనుమాస శ్రీనివాస్ (జీన్స్) సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

# ఖని ట్యాక్సీ అసోసియేషన్ అధ్యక్షులుగా మల్లేష్



**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్19**
గోదావరిఖని చౌరస్తా టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా మొండేద్దుల మల్లేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. అసోసియేషన్ సభ్యులందరి సహకారంతో అధ్యక్షులుగా ఎన్నికయ్యానని అన్నారు. 2013 లో, 2021లో, ప్రస్తుతం 2025 తో మూడవ సారి ఘన విజయం సాధించామన్నారు. త్వరలోనే నూతన కమిటీని నియామకం చేయడం జరుగుతుందన్నారు. ట్యాక్సీ అసోసియేషన్ సభ్యుల సమస్యల సాధన కోసం కృషిచేస్తామన్నారు. ఓటు వేసి గెలిపించిన సభ్యులందరికీ మొండెద్దుల మల్లేష్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గెలుపొందిన సందర్భంగా అసోసియేషన్ సభ్యులతో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ క్యాంపు ఆఫీస్ లో కలిసి ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించగా, విజయం సాధించిన మల్లేష్ కు అభినందనలు తెలియజేశారు. అసోసియేషన్ సభ్యుల సమస్యలను పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ముస్క లక్ష్మణ్, బోగోజుల బాపన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి అండగా నిమ్మరాజుల రవి

**- పీకే రామయ్య కాలనీకి చెందిన కొత్తగట్టు రాజు కుటుంబానికి రూ. 12,200 ఆర్థిక సహాయం**



**అక్షరవేదం /గోదావరిఖని: నవంబర్19**
పీకే రామయ్య కాలనీకి చెందిన కొత్తగట్టు రాజు ఇటీవల మరణించడంతో, ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలని తోటి మిత్రులకు, శ్రేయోభిలాషులకు సామాజిక మాధ్యమాల ద్వారా నిమ్మరాజుల రవి పిలుపునిచ్చారు.రవి ఇచ్చిన పిలుపుకు చాలామంది స్పందించారు. మానవత్వం ఇంకా బ్రతికి ఉందని చాటిచెబుతూ పలువురు స్వచ్ఛందంగా డబ్బులు పంపించి సహకారం అందించారు. ?సహాయంగా వచ్చిన మొత్తం రూ. 12,200 లను నిమ్మరాజుల రవి బుధవారం ఆ కుటుంబానికి అందజేశారు.

# ఎల్ఐసి రామగుండం శాఖ ఆవిర్భావ దినోత్సవం



**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్19**
భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ ఐ సి) రామగుండం శాఖ స్థాపించి 38సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కరీంనగర్ సీనియర్ డివిజనల్ మేనేజర్ శివ నాగ ప్రసాద్ మొదటగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..జీవిత బీమా సంస్థ దేశంలోనే అగ్రగామి సంస్థ. కోట్లాది కుటుంబాలకు ఆర్థిక భద్రతను అందించే ప్రజల నమ్మక సంస్థగా ఎల్ఐసి నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు బట్టారి ఆంజనేయులు, కట్టా శ్రీనివాస్, శంకరయ్య, బత్తుల మహేష్, వర్ధినేని అవినాష్ రావు, శివకుమార్, వికాసాధికారులు ఎల్వి రమణారెడ్డి, పి.రవీందర్ రెడ్డి, పి.శ్రీనివాస్, డి.లక్ష్మారెడ్డి, ఏజెంట్ల సంఘం నాయకులు జనగామ సదయ్య, కటకం సతీష్, అంబాల బాబు, చింతల శ్రీనివాస్, జె.వి. రమణారావు, గుడికందుల రవి, భాస్కర్ల కుమారస్వామి, ఎస్. రమేష్, చింతం శ్రీనివాస్, మిట్ట సత్యం, కందుల శ్రీనివాస్, ఐ. శ్రీనివాస్, వి. తిరుపతిరెడ్డి, ఆర్. రవి, పి. నగేష్, కే. శ్రీధర్, ఎండి నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో మైసమ్మ గుళ్ల కూల్చివేతలపై హైకోర్టును ఆశ్రయించిన దినేష్


**- అధికార యంత్రాంగం పై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన హైకోర్టు**



**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్19**
గోదావరిఖనిలోని దారి మైసమ్మ ఆలయాలను కూల్చి వేసిన అధికారుల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని హైకోర్ట్ ను సామాజికవేత్త మద్దెల దినేష్ ఆశ్రయించారు.పెద్దపల్లి జిల్లా గోదావరిఖని లోని రామగుండం నగర పాలక సంస్థ అధికారులు దారి మైసమ్మ గుళ్ల కూల్చివేత లపై హైకోర్ట్ లో పిటిషన్ దాఖలు అయిందని సామజిక కార్యకర్త మద్దెల దినేష్ బుధవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. దినేష్ మాట్లాడుతూ... నవంబర్ 5న అర్ధరాత్రి దొంగల్లా గా గోదావరిఖనిలో రోడ్లకు అడ్డంగా దారి మైసమ్మ గుళ్ళు ఉన్నాయని, జి.ఓ, సుప్రీం కోర్ట్ ఆర్డర్ ప్రకారమే చేశామని, తప్పును కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తూ అతి ఉత్సాహంగా అధికారులు తమ క్రింది స్థాయి సిబ్బందితో జేసీబీ లు ఇతర యంత్రాలతో కూల్చివేసారని, స్థానిక ప్రజలు ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో కొలిచే దారి మైసమ్మ గుళ్ళను పూజిస్తూ సుమారు 30 నుండి 35 ఏళ్ల క్రితం నిర్మిస్తే వాటిని సునాయసంగా కూల్చివేయడం దుర్మార్గపు చర్య అని, మున్సిపల్ అధికారులు, పోలీస్ యంత్రాంగంకు ఫిర్యాదు చేసినప్పటికిని ఎలాంటి చర్య తీసుకోక పోవడంతో, సామాన్య ప్రజానీకానికి ఒక చట్టం, అధికార యంత్రాంగానికి మరో చట్టమా ఆని రామగుండం నగర పాలక సంస్థ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని హైకోర్ట్ లో పిటిషన్ WP. NO 35220 /2025 ధాఖలు చేయడం జరిగిందని పిటిషనర్ మద్దెల దినేష్ తెలిపారు. హైకోర్ట్ లో గుళ్ల కూల్చివేత లపై నేడు విచారణ జరుగగా మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ హాజరై తప్పును కప్పి పుచ్చుకునే ప్రయత్నంలో హైకోర్ట్ ను పక్క దారి పట్టించే ప్రయత్నం చేయగా, కోర్ట్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందన్నారు. తమ తప్పును తెల్సుకొని అధికార యంత్రాంగమే కూల్చివేశారని కోర్టులో ఒప్పుకున్నారని నగర పాలక సంస్థ అధికారులు తప్పుడు జి.ఓ లు చూపిస్తూ, కేవలం దారికి అడ్డంగా ఉన్న 15 గుళ్ళు మాత్రమే తొలగించామని హైకోర్ట్ కు తెలిపారని పేర్కొన్నారు. అసలు గుళ్ల కూల్చివేత పై ముందుగా ప్రజలకు చెప్పాల్సిన అవసరం? లేదా అని ప్రజల అనుమతి తీసుకున్నారా? అని హైకోర్ట్ మున్సిపల్ అధికారులను ప్రశ్నించగా అధికారులు వేరే చోట గుళ్ల నిర్మాణం కోరుకు భూమి కేటాయించామని చెప్పగా, భూమి అలాట్ మెంట్ లెటర్ ఏది అని అడగగా మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ ఎలాంటి సమాధానం ఇవ్వకపోగా మౌనం వహించారని పేర్కొన్నారు.మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ, టౌన్ ప్లానింగ్ అధికారి నవీన్ పేర్లను పిటిషన్ తొలగించాలని కొరగా హై కోర్ట్ నిరాకరించిందని అన్నారు. కౌంటర్ ధాఖాలు చేసాక అధికారుల పాత్ర లేకపోతే వారి పేర్లను అప్పుడు తొలగించడానికి విచారణ చెపడుతామని కోర్ట్ తెలిపింది. కోర్ట్ రెండు వారాలు గడువు ఇస్తూ గుళ్లను ఎందుకు కూల్చారో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఈ విషయం పై పోలీస్ డిపార్ట్మెంట్ విచారణ చేసి డీటెయిల్డ్ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయమని, జిల్లా కలెక్టర్ ని ప్రత్యేక కౌంటర్ పిటిషన్ దాఖలు చేయమని హైకోర్టు ఆదేశాలు జారి చేసిందని మద్దెల దినేష్ తెలిపారు. పిటిషనర్ తరుపున వాదించిన సీనియర్ కౌన్సిల్ ఏ. రవీందర్ రెడ్డి, అద్వకేట్ సావన్ చక్రవర్తి పాల్గొన్నారు.

# ధాన్యం కొలిచిన వెంటనే డిజి టల్ ఎంట్రీలు పూర్తి చేసి చెల్లిం పుల ప్రక్రియ వేగవంతం చేయాలి

**- వ్యవసాయ మార్కెట్ యార్డుల ను సందర్శించిన ఎమ్మెల్యే సం జయ్**



**అక్షర వేదం/కోరుట్ల నవంబర్ 19:**
మెట్ పల్లి మరియు కోరుట్ల లోని వ్యవసాయ మార్కెట్ యార్డులను బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ స్థానిక నాయ కులతో కలిసి సందర్శించారు.యా ర్డులో నిల్వ ఉన్న మొక్కజొన్న ధా న్యాన్ని పరిశీలించి అక్కడి పరిస్థి తులు స్వయంగా చూశారు.ఈ సం దర్శనలో రైతులతో మాట్లాడుతూ వారి సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నారు.మొక్కజొన్న పం టను విక్రయించి 20 రోజులకు పై గా అయినా చెల్లింపులు జరగకపో వడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడు తున్నామని రైతులు ఎమ్మెల్యే ముందు వాపోయారు.ప్రభుత్వం తాజాగా అమలు చేస్తున్న కొన్ని వి ధానాల కారణంగా చెల్లింపులలో జాప్యం జరుగుతూ రైతులు ఆర్థికం గా నష్టపోతున్నారని రైతులు తెలి పారు.రైతులు ఎదుర్కొంటున్న క ష్టాలను దగ్గరగా గమనించిన ఎ మ్మెల్యే మాట్లాడుతూవేలిముద్ర వి ధానం వల్ల రైతులు పడుతున్న ఇ బ్బందులను వెంటనే పరిష్కరిం చేలా చర్యలు తీసుకోవాలి, కొను గోలు కేంద్రాలలో అవసరమైన సి బ్బంది, యంత్రాలు సమృద్ధిగా ఉం డేలా చూడాలని,ధాన్యం కొలిచిన వెంటనే డిజిటల్ ఎంట్రీలు పూర్తి చే సి చెల్లింపుల ప్రక్రియ వేగవంతం చే యాలని,రైతులకు నష్టం కలిగించే విధానాలను వెంటనే పునఃసమీక్షిం చాలని అధికారులను ఆదేశించా రు.అలాగే, మార్కెట్ యార్డులో పా రిశుధ్యం,తూకం యంత్రాల పని తీ రు, గోదాముల స్థితి వంటి పలు అంశాలను కూడా ఎమ్మెల్యే పరిశీ లించారు.రైతులు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా ధాన్యాన్ని విక్రయిం చేలా అన్ని విభాగాలూ సమన్వ యంతో పనిచేయాలని ఆయన సూచించారు.రైతుల సమస్యల ప రిష్కారం కోసం తక్షణమే ఉన్నతా ధికారులతో మాట్లాడి చర్యలు తీ సుకుంటామని ఎమ్మెల్యే సంజయ్ హామీ ఇచ్చారు.

# మెట్ పల్లి లో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పా ర్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు**



**అక్షర వేదం/కోరుట్ల నవంబర్ 19:**
మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆ ధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కా ర్యాలయం వద్ద గల ఇందిరా గాంధీ విగ్రహం వద్ద జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వా డి నర్సింగ్ రావు విచ్చేసి ఆమె వి గ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ చేసిన సేవలు అభివృద్ధి పనులు సంస్కర ణలు మహిళలకు బడుగు బలహీ న వర్గాల వారందరికీ ఆదర్శమ న్నారు.దేశాన్ని నడిపించిన చరిష్మా గల రాజకీయ నాయకులలో ఇంది రాగాంధీ అగ్రగన్యులని ఉక్కు మ హిళ భారత తొలి మహిళ 1959 లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్య క్షురాలుగా మొదలైన ఆమె రాజకీ య ప్రస్థానం పేదరిక నిర్మూలన కో సం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపె ట్టి దేశ ఆర్థిక పరిస్థితిని చక్కబెట్టిన గొప్ప సంఘసంస్కర్త ఇందిరాగాంధీ అని ప్రజా సంక్షేమం కోసం ప్రణాళిక లు రూపొందించుకొని దేశ ప్రజల కోసం సుపరిపాలన అందించిన గొ ప్ప నేత ప్రజల హృదయాలలో చె రగని ముద్ర వేసుకున్న మహనీ యురాలు ఇందిరా గాంధీ అని భా రతీయ మహిళలకు రాజకీయ రం గంలో వారి శక్తి సామర్థ్యాలను తెలి యజేస్తూ నాటికి నేటికి దశ దిశ చూపించిన గొప్ప మహిళా నాయ కురాలు ఇందిరా గాంధీ నేడు ఆమె లేని లోటు తీర్చలేనిది అన్నారు. ఐ రన్ లేడీ ఆఫ్ ఇండియా గా పిలువ బడే ప్రజా నాయకురాలు ఇందిరా గాంధీ అని కొనియాడారు.ఈ కార్య క్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాం గ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సిం గ్ రావు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు.


# ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న ను పరామర్శించిన

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగేందర్ రెడ్డి**
**-స్నేహ యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నూకల అభినవ్ రెడ్డి**



**అక్షర వేదం /మరిపెడ మండల కేంద్రం :- నవంబర్ 19.**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న,కు గాలి బ్లాడర్ స్టోన్స్ సర్జరీ చికిత్స జరిగింది అని తెలుసుకొని అనంతరం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మూడో వార్డు సీతారాంపురం కాలనీలో ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న మరిపెడ మండల ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న, ను పరామర్శించిన, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, వంటికొమ్ము యుగంధర్ రెడ్డి, స్నేహా యూత్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, నూకల అభినవ్ రెడ్డి,ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని, వైద్యుల సూచనల ప్రకారం సమయానుసారంగా మందులు వాడుతూ విశ్రాంతి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, వంటికొమ్ము యుగంధర్ రెడ్డి, స్నేహా యూత్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, నూకల అభినవ్ రెడ్డి,తగు సూచనలు తెలిపారు, వారి వెంట కాంగ్రెస్ పార్టీ మరిపెడ పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్, బీసీ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు, గుండ గాని వేణు, మరిపెడ ఉమ్మడి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, షేక్ అఫ్జల్,ఎస్సీ సెల్ మరిపెడ పట్టణ అధ్యక్షులు, బాషిపంగు రవికాంత్ ,యూత్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జాటోత్ సురేష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గుండ గాని, వెంకన్న ,రవి, ప్రమోద్, సయ్యద్ సర్వర్ భాయ్, మెంతు అశోక్ కుమార్ , చింత వెంకన్న కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

# అత్యవసర సమయంలో బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్తదానం.



అత్యవసర సమయంలో డోనర్ దగ్గర నుండి రక్తం తీసుకొని పేషెం ట్ వాళ్లకు ఇయ్యడమే కాదు అవ సరం అయితే మేము కూడా రక్తదా నం చేస్తామని నిరూపిస్తున్న రా ద్యా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది.మెట్ పల్లి పట్టణంలోని శ్రీ శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న దశరథం అను వ్యక్తికి అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పా జిటివ్ రక్తం అవసరం అని, ఫ్రెష్ బ్లడ్ ఎక్కించుకోవలని డాక్టర్ చె ప్పడంతో పేషెంట్ కుటుంబ సభ్యు లు ఓ పాజిటివ్ డోనర్ కోసం వెతు కుతూ మెట్ పల్లి పట్టణంలోని రా ద్యా బ్లడ్ బ్యాంక్ కి వెళ్ళగా అత్య వసరం కాబట్టి అదే బ్లడ్ బ్యాంక్ లో విధులు నిర్వహిస్తున్న శాశ్వత రక్తదాత కొమ్ముల శంకర్ రెడ్డి తన ది ఓ పాజిటివ్ రక్తం అని, తను ర క్తం ఇస్తా అని ధైర్యం చెప్పి శంకర్ రెడ్డి రక్తదానం చేశారు.కొమ్ముల శం కర్ రెడ్డి ప్రతి 3 నెలలకు ఒకసారి బ్ల డ్ బ్యాంక్ కి వచ్చే నిరుపేదలకు, అ త్యవసరం ఉండి డోనర్ లేని వాళ్ల కు రక్తదానం చేస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు.అత్యవసర స మయంలో రక్తదానం చేసిన కొమ్ము ల శంకర్ రెడ్డి ని బ్లడ్ బ్యాంక్ డాక్టర్ రజానికర్ రెడ్డి,బ్లడ్ బ్యాంక్ సిబ్బం ది, రక్తదాతల అనుసంధాన కర్త ఉ దయ్ కుమార్,యువజన సంఘా ల సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి



**అక్షర వేదం /మరిపెడ :-నవంబర్ 19.**
బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఇందిరా గాంధీ దేశంలో గరీబీ హటావో అని దేశంలో బీద ప్రజలు ఉండొద్దని చూసిన తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను బుధవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు షేక్. తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకకు కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, యువ నాయకుడు నూకల అభినవ్ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరై ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం స్థానిక పీహెచ్ సిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరా గాంధీ నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు. ప్రజల సౌకర్యార్థం బ్యాంకులను జాతీయకరణ చేసి జాతికి అంకితం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాను గోతు రామ్ లాల్ ,మాజీ ఎంపిటిసి గంధసిరి అంబరీష , కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు ,గుగులోతు రవి నాయక్ ,గుండ గాని వెంకన్న వేణు వీసారపు, శ్రీపాల్ రెడ్డి ,షేక్ అబ్జల్ ,మించు అశోక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు భాషిపొంగు రవికాంత్ ,రవికాంత్ జాటోతు, సురేష్ నాయక్, దేవరశెట్టి లక్ష్మీనారాయణ ,గండి రమేష్, బంక ప్రమోద్ ,షేక్ అక్బర్ ,షేక్ హబీబుద్దీన్, సయ్య సర్వర్, షేక్ యాకుబ్ పాషా ,అచ్చ శ్రీనివాస్, గంధసిరి బిక్షపతి ,అల్వాల ఉప్పలయ్య ,మరియు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు**



**అక్షర వేదం/కోరుట్ల నవంబర్ 19:**
ఆసుపత్రికి వచ్చే పేదలకు ఆస్పత్రి నిర్వాహకులు మెరుగైన వైద్య సేవ లను అందించాలని మెట్ పల్లి ని త్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవ స్థాపకులు డాక్టర్ రఘు పేర్కొన్నా రు. ఇటీవల పట్టణంలో సాయి సం జీవని ఆసుపత్రి కొత్త భవనంలోకి మార్చి పునః ప్రారంభం జరగగా ఆ సుపత్రి వైద్యులు త్రిలోక్ కుమార్ ఆహ్వానం మేరకు బుధవారం ఆస్ప త్రిని సందర్శించారు. ఆసుపత్రికి వ చ్చిన సందర్భంగా నిత్యసాయి చా రిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా క్టర్ రఘుకు ఆస్పత్రి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంత రం నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు మా ట్లాడుతూ కార్పొరేట్ స్థాయి వైద్యా న్ని ప్రజలకు అందించడానికి నూత నంగా ఆసుపత్రిని ప్రారంభించడం అభినందనీయమన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లేకుండా వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుల తో పాటు ఆసుపత్రి సిబ్బంది పా ల్గొన్నారు.

# ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా బస్టాండ్ ప్రాంగణం లో ఘనంగా నివాళులర్పించిన కాం గ్రెస్ నాయకులు





**అక్షర వేదం/కోరుట్ల నవంబర్ 19:** మెట్ పల్లి బస్టాండ్ ప్రాంగణంలో టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు మరియు స్రవంతి నృత్య కళానికేతన్ సేవ సంస్థ వ్య వస్థాపక అధ్యక్షులు అందే మారు తి బాపూజీ ఆధ్వర్యంలో దేశ అభి వృద్ధి కీ బంగారు బాటలు వేసిన నాయకురాలు,భారత తొలి మహి ళా ప్రధానిగా అమూల్యమైన సేవ లంధించిన స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మున్సిపల్ మరియు బస్టాండ్ ప్రాంగణ కార్మికు లకు సన్మానించి అనంతరం మహ నీయురాలు ఫోటో కి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నా యకులు మాట్లా డుతూ ఇందిరా గాంధీ దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన అసాధారణ నాయ కురాలు పేదల సంక్షేమం, జాతీయ సమైక్యత, దృఢమైన నాయకత్వం ఇవి ఆమె పాలనకు ప్రతీకలు. దేశా భివృద్ధి, మహిళా సాధికారత, శాం తి భద్రతల పరిరక్షణలో ఆమె చేసి న కృషి ఎల్లప్పుడూ చిరస్థాయిగా నిలుస్తుంది. మనం నేడు ఆమె స్ఫూర్తిని స్మరించుకోవడం మాత్రమే కాదు, ప్రజాసేవ అనే మహోన్నత విలువలను ఆచరణలో పెట్టే బా ధ్యత కూడా మనపై ఉంది. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఇందిరమ్మ చూ పిన మార్గం ఇవి ప్రజల కోసం నిరం తరం పనిచేయడానికి మాకు శక్తిని స్తాయి అని పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవ ర్ధన్, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సే ల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మెట్ పల్లి పట్టణ కాం గ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతు బ్బుదిన్ పాషా,టీపీసీసీ సోషల్ మీ డియా కో కన్వీనర్ కట్ట మనోజ్ యాదవ్, సమీర్ సర్కార్ ఆర్టీసీ అ ధికారులు, మహిళలు కాంగ్రెస్ నా యకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత తొలి, ఏకైక మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు.




**అక్షర వేదం/డోర్నకల్ నియోజకవర్గం:- నవంబర్ 19.**
డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ వి ప్, డిప్యూటీ స్పీకర్ జాటోత్ రామచంద్రు నాయక్ ఆదేశానుసారం మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత తొలి, ఏకైక మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు.

నేడు మధ్యాహ్నం 12 గంటలకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.కావున జిల్లా ముఖ్య నాయకులు,మరిపెడ మండల తాజా మాజీ చైర్మన్లు సర్పంచులులు,జడ్పీటీసీ , ఎంపీపీ, ఎంపీటీసీ, మరిపెడ పట్టణ వార్డు అధ్యక్షులు ప్రజాప్రతినిధులు,ఎ.ఎం.సి, నీ.ఎ.సిఎస్,మహిళా కాంగ్రెస్,ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, ఓబీసీ సెల్, మైనారిటీ,కిసాన్ కాంగ్రెస్, సేవాదళ్,యూత్ కాంగ్రెస్,సోషల్ మీడియా,అన్ని అనుబంధ సంఘాల నాయకులు , కార్యకర్తలు , పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఇట్లు
షేక్ తాజుద్దీన్ మరిపెడ పట్టణ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ.

# బీసీ హక్కుల కోసం పోరాటం...






**నిరసన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జోర్రిగల శ్రీనివాస్**

**అక్షర వేదం/ హైదరాబాద్**
రాజ్యాంగ బద్దంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా పంచాయతీ ఎన్నికల కు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం అవడాన్ని నిరసిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది.జాయింట్ యాక్షన్ కమిటీ వర్కింగ్ చైర్మెన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పలు బిసి కుల సంఘాల అధ్యక్షులు బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జోర్రిగల శ్రీనివాస్ రాజకీయ చైతన్య వేదిక నాయకులు చింతల శ్రీనివాస్ మేదరి మహేంద్ర సంఘం తరుపున పాల్గొన్నారు.పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు బిక్ష లాగ మాకు ఇస్తే మేము ఒప్పుకోమని రాజ్యాంగ బద్ధమైన హక్కుగా ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మొదటి ముద్దాయి అయితే రెండవ ముద్దాయి బీజేపీ అని బీసీలను నమ్మించి మోసం చేశారని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. మాజి స్పీకర్ సిరికొండ మధుసూదన చారి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.


# ఖనిలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు..

**మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు చేశారని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు.**



అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్19
గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర బుధవారం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు. ఉక్కు మహిళా ఇందిరమ్మ పేద ప్రజలకు అండగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జొన్నలగడ్డ నాగచారి ఇటీవల స్వర్గస్తులవంగా చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించినా జిల్లా మాజీ గ్రంథాలయం సంస్థ చైర్మన్..



అక్షర వేదం /మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం:-నవంబర్ 19.
మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో, జొన్నలగడ్డ నాగచారి ఇటీవల స్వర్గస్తులవంగా చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించిన.మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ గుడిపూడి నవీన్ రావు .

## అనారోగ్యంతో బాధపడుతున్న (బాదావత్ లచ్చపతి) నీ వారి స్వగృహంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న జిల్లా మాజీ గ్రంథాలయం సంస్థ చైర్మన్.



అక్షర వేదం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం:-నవంబర్ 19.
మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ 5వ వార్డ్ మెంబర్లు పానుగోతు వెంకన్న బావ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న (బాదావత్ లచ్చపతి) నీ వారి స్వగృహంలో పరంమర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న..మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ గుడిపూడి నవీన్ రావు .వారి వెంట :- పానుగోత్ వెంకన్న, వెంకటేశ్వర్లు, లతీఫ్, భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు చీరల పంపిణీ



అక్షర వేదం/నెక్లెస్ రోడ్, హైదరాబాద్:-నవంబర్ 19.
నేడు నెక్లెస్ రోడ్ లో,, భారత దేశ మొట్టమొదటి మహిళా ప్రధాని,, ఉక్కు మహిళ,, శ్రీమతి ఇందిరా గాంధీ జన్మదిన సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది..తదనంతరం గౌరవనీయులు, ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ బట్టి విక్రమార్క మరియు ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్ ల సమక్షంలో ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు..

# నేడు కలెక్టరేట్లో వరి ధాన్యం కొనుగోళ్ల పై సమీక్ష సమావేశం

**- హాజరు కానున్న ఎం. పి, మంత్రి, ఎమ్మెల్యేలు**

వనపర్తి,అక్షర వేదం
నేడు 20వ తేదీ గురువారం రోజున, ఉదయం 10 గంటలకు,వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అధ్యక్షతన జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్, స్థానిక సంస్థల కలెక్టర్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోల్ల పై సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడమైనది అని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి ఆదేశాలు వెలువడ్డాయి.ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్. మల్లురవి,దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి హాజరవున్నట్లు



ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు.ఈ సమావేశానికి జిల్లా సివిల్ సప్లై అధికారులు,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించే మహిళా సంఘాల సభ్యురాలు, సంబంధిత అధికారులు డీసీసీబీ అధ్యక్షులు, పిఎసిఎస్ పరిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, పిఎసిఎస్అధ్యక్షులు, సంబంధిత అధికారులు,రైస్ మిల్లుల యజమానులు వరి ధాన్యం ట్రాన్స్పోర్ట్ చేసే లారీ ట్రాన్స్పోర్ట్ కు సంబంధించిన వ్యక్తులు తప్పనిసగరిగా హాజర అవ్వాలని విజ్ఞప్తి.ఇట్టి కార్యక్రమానికి వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేర్ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదని రెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఎన్ఎస్ యుఐ సంఘం నాయకులు, ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ సంఘాల నాయకులు, రైతు సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి.

# వయో వృద్దులు సమాజానికి జ్ఞాన బండాగారాలు

**పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్.**
**కలెక్టరేట్లో ఘనంగా వయోవృద్ధుల వారోత్సవాలు.**

సంగారెడ్డి ,అక్షర వేదం
సంగారెడ్డి వయోవృద్ధులు సమాజానికి జ్ఞాన బండాగారాలు అని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లో జిల్లా మహిళా శిశు వయోవృద్ధులు, వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలు 2025 ను నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు జ్యోతి ప్రజ్వలన తో ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వయోవృద్ధులు మన సమాజానికి అపారమైన జ్ఞాన భాండాగారం వారి అనుభవాలు, మార్గదర్శకాలు భవిష్యత్ తరాల నిర్మాణానికి





దిక్సూచి లాంటివి అని అన్నారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన చట్టాల పై సమగ్ర అవగాహన కల్పించాలని సంబంధిత శాఖల అధికారులు, సంఘాల ప్రతినిధులను ఆమె సూచించారు. వయోవృద్ధుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకు వచ్చిన వయోవృద్ధుల సంక్షేమ చట్టం 2007 జిల్లాలో పటిష్టంగా అమలు అవుతుందన్నారు ఈ చట్టం అమలు కోసం జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ఈ చట్టం ద్వారా పరిష్కరించిన వివిధ కేసుల వివరాలను కలెక్టర్ వెల్లడించారు. వివిధ రంగాలలో పనిచేసిన వయోవృద్ధులు వారి అనుభవాలను భావితరాలకు అందించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు వయోవృద్ధుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్షిప్ ల విడుదల కోసం ప్రభుత్వానికి నివేదిస్తాం

**-మైనారిటీల సమస్యల పరిష్కారానికి కమిషన్ కృషి చేస్తోంది**
**-రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ**

కరీంనగర్, అక్షర వేదం
నగరంలో మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ బుధవారం పర్యటించారు. నగరం చంద్ర సామాజిక కార్యకర్త సాజిద్ ఖాన్ నివాసంలో సీనియర్ సిటిజన్స్ తో ఇష్టాగోష్టిగా ముచ్చటించారు. తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలకు మైనార్టీ కమిషన్ వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో మైనారిటీల హక్కులను కాపాడటమే ధ్యేయంగా మైనారిటీ కమిషన్ అహర్నిశలు పాటుపడు



తుందన్నారు. మైనారిటీలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి కమిషన్ ద్వారా తీసుకువెళ్తామన్నారు. ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల స్కాలర్షిప్ సమస్యలతో పాటు, 1200 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేసేలా ప్రభుత్వానికి నివేదిస్తానని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఏర్పడుతున్నటువంటి అంతరాలను పరిశీలించి, ప్రజలకు వేగంగా సులువుగా సంక్షేమ పథకాలు చేరేట్లు ప్రభుత్వం దృష్టికి కమిషన్ ద్వారా తీసుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈసందర్భంగా మైనారిటీ కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారీకి,సోషల్ యాక్టివిస్ట్ సాజిద్ ఖాన్ ఆత్మీయంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ అధ్యక్షుడు నసీముద్దీన్, సర్వరోద్దీన్, ఖాజా జమాలొద్దిన్, బీఆర్ఎస్ నాయకులు నయిమ్ ,ఇమ్రాన్, బషీర్ ఖాన్, మహమూద్ ఖాన్, సాబీర్ ఖాన్, మాజీ కార్పొరేటర్ అఖీల్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల 42 శాతం రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు

**ఎమ్మార్పీఎస్ ముదిగొండ వెంకటేశ్వర్లు**
**మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం గొల్ల కురుమ డోలు దెబ్బ....రజక సంఘం**

చండూరు, నవంబర్19 అక్షర వేదం..
మునుగోడు నియోజకవర్గం చండూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, గొల్ల కురుమ డోలు దెబ్బ, రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ మాదిగ మాల్గ యాదయ్య హాజరై మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్ళి ప్రధాన మంత్రిని కలిసి ఒత్తిడి తీసుకు వచ్చి బీసీ ల 42 శాతం బిల్లుకు పార్లమెంట్ లో చట్ట బద్దత కల్పించి 9 వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం చండూరు మండల అధ్యక్షుడు నాగిళ్ళ శంకర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అందుగుల ఆనంద్ మాదిగ , ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నారపాక అంజి మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు



అన్నెపాక శంకర్ , బుషిపాక శాంతి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా శోభన్ , నాంపల్లి మండల ఇన్చార్జి పూదరి సైదులు , మునుగోడు మండల ఇన్చార్జి మంగి మహేష్ , నారపాక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.